https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
గురువారం/డిసెంబర్/15/2022
https://vijayamdaily.com

# ప్రత్యామ్నాయ శక్తి బీఆర్ఎస్

-దేశాభివృద్ధిబీఆర్ఎస్‌తోనేసాధ్యం
-దేశంలో రైతు ప్రభుత్వం దేశ రాజకీయాల్లో మరింత దూకుడు
-దేశానికి తెలంగాణా మోడల్ అభివృద్ధి
-బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 14(విజయంన్యూస్):**
దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ఒక్క బీఆర్ఎస్ పార్టీ కే ఉందని ఆ పార్టీ లోక్ సభా పక్ష నా యకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని సర్దార్ పటేల్ రోడ్ లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రాంభించారు.పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం తో పాటు రాజ శ్యామల యాగంలో కూడా పాల్గొన్న ఎంపీ నామ ఈ సందర్భంగా మాట్లాడారు. దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి అన్నారు. అబ్ కే బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బీఆర్ఎస్ ముందుకుపోతుందని చెప్పారు. దేశం లో రైతు సంఘాలు, నేతలు, రైతులతో చర్చించి, మెరుగైన దేశాభివృద్ధికి కృషి చేయడం జరుగుతు ందన్నారు. ఢిల్లీలో పార్టీ జాతీయ కార్యాలయం ప్రారంభంతో అద్భుత ఘట్టానికి తెర లేచిందని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో దేశంలో అనూ హ్యమైన మార్పు రాబోతోందన్నారు. కేసీఆర్ మార్క్ తెలంగాణా మోడల్

మిగతా 2లో..

# పాలేరులోనే పోటీ చేస్తా

- రేపు కార్యాలయానికి భూమి పూజ చేస్తున్నాం
- పార్టీ శ్రేణులు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో రావాలి
- పిలుపునిచ్చిన వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ
- ఇంటివద్ద బారీకేట్స్ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేసిన షర్మిళ
- కోర్టు చెప్పిన తొలగించరా..? అంటూ మండిపాటు

2లో..





# చీకట్లను చీల్చి చెండాడే కాంతిరేఖ బీఆర్ఎస్ పార్టీ

-తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
-ఢిల్లీలో జరిగిన బీఆర్ఎస్ జాతీయ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి పువ్వాడ

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
దేశంలో నెలకొన్న కటిక చీకట్లను చీల్చి చెండాడే కాంతి రేఖ భారత రాష్ట్ర సమితి పార్టీ అని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలో సీఎం కేసిఆర్ చేతుల మీదుగా జరిగిన

2లో..

# ఇది తల్లి, కూతురి.. విజయం

- లక్ష్యానికి అడుగు దూరం
- అందుకునేందుకు విశ్వప్రయత్నంలో తల్లి,కూతుళ్లు
- ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలో ఎంపికైన తల్లి,కూతుళ్ళు
- అభినందిస్తున్న ప్రజలు, అధికారులు



**(నేలకొండపల్లి-విజయంన్యూస్)**
ఒక వైపు ఉద్యోగం.. మరో వైపు కుటుంబ భారం.. పిల్లలు పెద్దై అత్తారింటికి వెళ్లారు.. ఈ వయస్సులో ఉన్నపాటి ఉద్యోగం చేసుకుంటూ పిల్లలతో జీవించాలని అనుకుంటారేవ్వరైనా..? కానీ ఓ మహిళ ఉద్యోగి మాత్రం అందుకు బిన్నంగా ఆలోచించింది.. కొంత వయస్సు మీద పడినప్పటికి తన లక్ష్యాన్ని ఆపడం లేదు.. అనుకున్నది సాధించే వరకు పోరాటం చేస్తున్నది.. ఆమె కాదు తన కూతుర్ని కూడా తన లక్ష్యం వైపు తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తోంది.. ఆమె లక్ష్యం ఏమటనుకుంటున్నారా..?

మిగతా 2లో..

## సునీల్ కనుగోలు కార్యాలయంపై పోలీసుల దాడి
# అప్రజాస్వామికం

-ప్రభుత్వాల తీరు మార్చుకోకపోతే తీవ్ర పరిణాలు చూస్తారు
-తీవ్రంగా ఖండిస్తున్నాం - సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



2లో..

# చీకట్లను చీల్చి చెండాడే కాంతిరేఖ బీఆర్ఎస్ పార్టీ





(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. దేశంలో ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ పార్టీగా అవతరించి, దేశ రాజధాని ఢిల్లీలో కార్యాలయాన్ని ప్రారంభించుకోవటం ఇదే ప్రథమం అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. తెలంగాణ గడ్డపై నుంచి భారత రాష్ట్ర సమితి అవతరించి చైతన్య వీచికై, జాగృత జాడగా మారి దేశ సేవకు కంకణం కట్టుకుందన్నారు. సకల వర్గాల ప్రజలకు అవసరమైన సమగ్ర పరిపాలన ఎజెండాతో సీఎం కేసిఆర్ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నెలబెట్టారని అదే ప్రామాణిక పరిపాలనా దక్షతతో దేశాన్ని ప్రగతి పథంలో నడుపగలరని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు. కేసీఆర్‌కు మన దేశం మీద ఉన్న అవగాహన, ఆయన రాజనీతిజ్ఞత, దార్శనికత, నాయకత్వ పటిమ, నిబద్ధత, సమర్థత, సంస్థాగత, నిర్మాణాత్మక ప్రణాళికలు కచ్చితంగా దేశానికి దిశానిర్దేశాలు అవుతాయన్నారు.ముందుగా హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయం నుంచి విమానంలో మంత్రి పువ్వాడ బుధవారం ఉదయం ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. మంత్రితో పాటు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఉన్నారు. అనంతరం ఢిల్లీ చేరుకున్న మంత్రికి విమానాశ్రయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, గొల్లపూడి హరికృష్ణ, మోరంపూడి సాయికృష్ణ, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి సాదర స్వాగతం పలికారు. తిరిగి బుధవారం రాత్రి హైదరాబాద్ కు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పయనమయ్యారు.



# పాలేరులోనే పోటీ చేస్తా



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రాబోయే ఎన్నికల్లో నేను పాలేరు నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని వైఎస్ షర్మిళ స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని లోటస్ పాండ్ తన నివాస నుంచి విలేకర్లతో మాట్లాడారు. పాదయాత్రను కావాలనే ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. ఏ ఒక్కరిపై తప్పుడు మాటలు మాట్లడబోనని, నాది తెలంగాణే కాబట్టి తెలంగాణ యాస, బాషలో మాట్లాడుతుంటే మీరు ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రజల సమస్యలను తెలుసునేందుకు పాదయాత్ర చేస్తుంటే ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దలకు ఏం నొప్పి వచ్చిందండి..? ఎందుకు పాదయాత్రను అపుతున్నారు..? అంటూ మండిపడ్డారు. కోర్టు ఆదేశించినప్పటికి గ్రామాల్లో పాదయాత్రకు వెళ్లనివ్వకుండా సాకూలు చెబుతున్నారని ఆరోపించారు. ఇంటి వద్ద ఏర్పాటు చేసిన బారీ కేట్స్ ను వెంటనే తొలగించాలని, లేకపోతే మా మనుషులే తొలగించాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితి పోలీసులు తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఓటమి వైపు అడుగులు పడుతున్నాయనే ఆలోచనతో రాష్ట్రం చేజారిపోతుంది కాబట్టి భారతదేశం నుంచి కొన్ని సీట్లు గెలిచి మేము ఉన్నామంటూ చెప్పుకునేందుకు భారత్ రాష్ట్ర సమితి పార్టీని పెట్టారని, ఆ పార్టీ వల్ల వచ్చేదేమి లేదన్నారు. బీజేపీ బీ టీమ్ టీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన కచ్చితంగా పాదయాత్ర చేసి తీరతానని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రభుత్వం అభివద్ది చేయకపోడం వల్లనే టీఆర్ఎస్ నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు.

**ఈనెల 16న భూమిపూజకు తరలిరండి**

వైఎస్ఆర్ టీపీ పార్టీ అధినేత షర్మిళ నివాసం ఉండేందుకు ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి సమీపంలో ఒ స్థలంను తీసుకున్నామని, అక్కడ ఇళ్లు, కార్యాలయంను కొనసాగించేందుకు ఇంటిని నిర్మాణం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నమని తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 16న ఖమ్మం రూరల్ మండలంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. భవన నిర్మాణం అనంతరం పూర్తి స్థాయిలో పాలేరు నియోజకవర్గంలోనే ఉంటానని, వారానికి రెండు, మూడు సార్లైనా క్యాంప్ కార్యాలయం వద్దకు వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకుంటానని హామినిచ్చారు.

### సునీల్ కనుగోలు కార్యాలయంపై పోలీసుల దాడి

# అప్రజాస్వామికం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయంపై పోలీసులు దాడి చేయడం ఆ ప్రజాస్వామికకమని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క విమర్శించారు. దాడి జరిగిన సంఘటన తెలుసుకున్న భట్టి విక్రమార్క ఒక ప్రకటనలో ప్రభుత్వ తీరును , పోలీసుల పనితీరును తప్పుబట్టారు. భారత రాజ్యంగం స్వేచ్ఛగా స్వతంత్రంగా ఆలోచనలను, భావాలను వ్యాప్తి చేసుకోవడానికి హక్కు కల్పించిందని, తెలంగాణ రాష్ట్రం కూడా ప్రజాస్వామికంగా ఏర్పాటు అయ్యిందైన్నారు. తెలంగాణ కుడా దేశంలో అంతర్భాగమేనని, ఆ విషయానికి ప్రభుత్వ పెద్దలకు తెలయడం లేదనుకుంటా..?అని యద్దేవా చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వారి విధానాలను వారు చెప్పుకుంటూనే ఇతర పార్టీల భావాలను వ్యాప్తి చేసుకోవడానికి ఉన్న వ్యవస్థలను వాడుకోనివ్వాలని అన్నారు. బహిరంగ సమావేశాలు కానీ, మీడియా కానీ, సోషల్ మీడియా కానీ ఏ వ్యవస్థనైన స్వేచ్ఛగా వాడుకోనివ్వాలని, ఈ వ్యవస్థలను కట్టడి చేయాలనుకోవడం భారత రాజ్యంగం కల్పించిన స్వేచ్ఛను కట్టడి చేసినట్లేనని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఆరెస్ట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సునీల్ కనుగోలు కార్యాలయం యధావిధిగా నడుపుకోవడానికి ఏలాంటి ఆటంకం కల్గించకూడదన్నారు.

# ప్రత్యామ్నాయ శక్తి బీఆర్ఎస్





(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి దేశంలో తధ్యమన్నారు. ఇది కేవలం కేసీఆర్ కే సాధ్యమన్నారు. ఢిల్లీ నడిబొడ్డున పార్టీ జాతీయ కార్యాలయం ఏర్పాటుతో దేశంలో నవ శఖానికి నాంది పలికినట్లైందని అన్నారు. ఇక నుంచి బీఆర్ఎస్ జాతీయ రాజకీయాల్లో మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణా మోడల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ఆకర్షితులవుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలే ఎజెండాగా బీఆర్ఎస్ దూసుకుపోతోందని నామ తెలిపారు. తెలంగాణ లో అమలవుతున్న సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేయాలన్నదే కేసీఆర్ అభిమాతమని నామ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తో దేశంలో విప్లవాత్మక మార్పులు తధ్యమని నామ పేర్కొన్నారు.

### ఇది తల్లి, కూతురి..

# విజయం

(మొదటిపేజీ తరువాయి)

ఆమె లక్ష్యం ఎస్ఐ ఉద్యోగం పొందడం.. ఆమె కూతురికి ఎస్ఐ ఉద్యోగం కోసం ప్రయత్నించడం.. అంటే వేరే రకంగా కాదు.. పోరాటం చేసి.. పదిమందితో పోటీ పడే విధంగా తిర్చిదిద్దడం.. ఆమె లక్ష్యంతో పాటు ఆమె కూతురు లక్ష్యాన్ని కూడా తన భుజస్కంధాలపై వేసుకుని శిక్షణిచ్చింది.. తన గోల్ కోసం అమ్మ వయస్సులో కూడా పోరాటం చేస్తోంది.. అనుకున్నది సాధించేందుకు అడుగు దూరంలో ఉంది. ఆల్ దిబెస్ట్ చేబుతూనే అసలు విషయంలోకి వెళ్దాం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన నాగమణీ హెూంగార్డుగా విధులు నిర్వహిస్తోంది. చదువుకునే వయస్సులోనే గ్రూప్ వన్ లేదా ఎస్ఐ పోస్ట్ కొట్టాలనే తన సంకల్పానికి వివాహమనే బందం, పేదరికం అడ్డుపడింది.. కానీ ఆమె ఎస్ఐ ఉద్యోగం కానీ, గ్రూప్ వన్ సాధించలేకపోయింది. హెూంగార్డు విధుల్లో చేరింది. ములుగు జిల్లాలో విధులు నిర్వహిస్తోంది.అయితే ఆమెకు త్రిలోకిని అనే కుమార్తే ఉంది. ఆమెకు కూడా ఇటీవలే వివాహం చేసింది. కాగా ప్రస్తుతం పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ పడటంతో ఆమె తన కూతురితో పాటు నాగమణి కూడా ఎస్ఐ పోస్టుకు దరఖాస్తు చేసింది.తల్లి కూతుళ్లను కష్టపడి చదివారు. ఇంతలో ప్రిలిమినరీ పరీక్షలకు సమయం రావడం, ఆ పరీక్షల్లో సక్సెస్ కావడం జరిగింది. ఆ తరువాత ప్రస్తుతం జరుగుతున్న ఎస్సై, కానిస్టేబుల్ ఎంపిక విషయంలో తల్లికూతుళ్లు హాజరైయ్యారు. అనుకున్న లక్ష్యాన్ని ముందున్న తరుణంలో తల్లికూతుళ్లు గోల్ వైపు పరుగెత్తారు. దీంతో వాళ్లిద్దరు ఎస్ఐ ప్రిలిమినరీ ఈవెంట్స్ లో తల్లి బిడ్డలు అర్హత సాదించారు.ఉద్యోగం రావాలంటే మెయిన్స్ లో క్వాలీపై కావాల్సి ఉంటుంది. అది జరిగితే అమ్మ లక్ష్యం సాధించినట్లే అవుతుంది.. అయితేఈ విషయం కాస్తా ఆ నోట, ఈ నోట పడి మీడియాకు తల్లికూతుళ్ల విషయం తెలిసిపోవడంతో ఆ ఇంటికి మీడియా ప్రతినిధులు క్యూకట్టారు. సమాచారం తెలుసుకున్న ములుగు జిల్లా, ఖమ్మం జిల్లా అధికారులు అభినందిస్తున్నారు. స్వగ్రామం నేలకొండపల్లి గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు అభినందిస్తున్నారు. మొత్తానికి ఎస్ఐ ఉద్యోగమే లక్ష్యంగా అమ్మ, కూతురు చేస్తున్న ప్రయత్నం సక్సెస్ కావాలని మనస్పూర్తిగా కోరుకుందాం..?

# 'మాతా శిశు సంరక్షణ'లో తెలంగాణ భేష్.



**– హై రిస్క్ కేసుల గుర్తింపులో దేశంలోనే రెండో స్థానం.**
**– మిడ్ వైఫరీ వ్యవస్థకు ప్రత్యేక అవార్డు, ప్రశంస**
**–రాష్ట్రానికి మరో రెండు జాతీయ అవార్డుల పట్ల మంత్రి పువ్వాడ హర్షం.**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

మాతా శిశు సంరక్షణలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు జాతీయస్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది. గర్భిణుల సంరక్షణకు మన రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు ఉత్తమమైనవని కేంద్ర ప్రభుత్వం ప్రశంసించింది. కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ ఢిల్లీలో నిర్వహిస్తున్న "నేషనల్ మెటర్నల్ హెల్త్ వర్క్ షాప్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణకు రెండు అవార్డులను ప్రకటించింది. మాతృ మరణాలను పూర్తిగా నివారించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ తీసుకుంటున్న చర్యలను కేంద్రం అభినందించింది. బుధవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర వైద్యారోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున జాయింట్ డైరెక్టర్ (మెటర్నల్ హెల్త్) డాక్టర్ ఎస్ పద్మజ అందుకున్నారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిడ్ వైఫరీ వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు కురిపించింది. ఈ విధానంతో నాణ్యమైన ప్రసవ సేవలు గర్భిణులకు మరింతగా చేరువైనట్టు పేర్కొంది. రాష్ట్రంలో ప్రసవసేవలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం దేశంలోనే తొలి సారి మిడ్ వైఫరీ వ్యవస్థను తీసుకువచ్చింది. ఎంపిక చేసిన నర్సులకు అత్యుత్తమ శిక్షణ అందించింది. ఇప్పటివరకు ఇలా శిక్షణ పొందిన 212 మంది మిడ్ వైఫరీలను ప్రభుత్వం 49 హాస్పిటల్లలో నియమించింది. వీరు గర్భిణులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, వ్యాయామం చేయించడంతో పాటు, మానసికంగా సంసిద్ధం చేయిస్తున్నారు. ప్రస్తుతం మరో 141 మంది శిక్షణ పొందుతున్నారు. వీరు త్వరలోనే అందుబాటులోకి రానున్నారు. ఈ విధానం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. ఇక హైరిస్క్ ఉన్న గర్భిణులను గుర్తించడం, చికిత్స అందించడంలో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో తమిళనాడు ఉంది. మాతృ మరణాలను పూర్తిగా తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం "ఎండింగ్ ప్రివెంటబుల్ మెటర్నల్ మోర్టాలిటీ" (ఈపీఎంఎం) ప్రోగ్రాం ను అమలు చేస్తోంది. హై రిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించడం, వారిని నిరంతరం పరిశీలించడం ( ట్రాకింగ్), ఉత్తమ చికిత్స అందేలా రిఫర్ చేయడంకోసం వైద్య అధికారులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం లతో ప్రత్యేక విధానాన్ని అభివృద్ధి చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. దీంతో హై రిస్క్ కేసులను ముందుగా గుర్తించి, వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించి, ఆసుపత్రులకు తరలించి, సరైన చికిత్స అందించే అవకాశం కలిగింది. దీంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న కేసీఆర్ కిట్, అమ్మఒడి వాహన సేవలు గర్భిణులకు వరంగా మారాయి.౹ ఫలితంగా రాష్ట్రంలో మాతృ మరణాలు గణనీయంగా తగ్గాయి.హర్షం వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ.సీఎం కేసీఆర్ ఆలోచనతో రాష్ట్రంలో అమలు చేస్తున్న మాతా శిశు సంరక్షణ చర్యలు సత్ఫలితాలిస్తున్నాయని, జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రంకు మరో రెండు కేంద్ర ప్రభుత్వ అవార్డులు రావడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో వైద్య విధానాన్ని బలోపేతం చేయడం ద్వారానే ఈ అవార్డులు దక్కాయని కొనియాడారు.మాతృ మరణాలు తగ్గించడంలో మన పురోగతిని ఇటీవల శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే కూడా వెల్లడించిందని, 2014లో 92 గా ఉన్న ఎంఎంఆర్ ఇప్పుడు 43కు తగ్గటం గొప్ప విషయమన్నారు.ఈ ఘనతలు సాధించడంలో క్షేత్రస్థాయిలో ఉండి వైద్య సేవలు అందించే ఆశాలు, ఏఎన్ఎంల నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వైద్యాధికారుల నిరంతర కృషి ఉందని వైద్య సిబ్బంది అందరిని ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అభినందించారు.

# మున్నూరు కాపు చైతన్య యాత్రను జయప్రదం చేయండి

## 19న వేములవాడలో యాత్ర ప్రారంభం  మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య




**ఖమ్మం, డిసెంబర్ 14(విజయంన్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు, 119 నియోజకవర్గాల్లో మున్నూరుకాపు కులస్తులను చైతన్యం చేసేందుకు ఈ నెల 19న వేములవాడలో చేపట్టే మున్నూరుకాపు చైతన్య యాత్రను జయప్రదం చేయాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...

54శాతం కలిగిన బిసి కులాలలో 23శాతం కలిగి ఉన్న మున్నూరుకాపులను రాజకీయంగా, ఉద్యోగ పరంగా చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లలో మా వాటా ప్రకారం మాకు కావాలని అన్నారు. డిసెంబర్ 19న వేములవాడ నుండి మున్నూరుకాపు చైతన్యయాత్ర రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో 33 జిల్లాలు, 119 నియోజకవర్గాలలో ఒకే రకమైన ఉత్సాహంగా మున్నూరుకాపులను ఒక శక్తిగా మార్చడానికి యాత్ర చేస్తున్నామన్నారు. అదే శక్తితో ఐదు లక్షల మందితో రాజకీయాల కతీతంగా హైదరాబాదులో గర్జన సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నప్పటికీ రాజకీయపరంగా దామాషా ప్రకారం మున్నూరు కాపులకు ఒరిగిందేమీ లేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలలో మున్నూరుకాపు కులస్తులు చైతన్యంగా ఉన్నారని గుర్తు చేశారు. మున్నూరు కాపులకు జిల్లాకొక ఎమ్మెల్యే ఇవ్వాలని అన్నారు. ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 5 వేల కోట్లతో మున్నూరుకాపు కార్పొరేషన్ ను ఏర్పాటుచేసి మున్నూరుకాపుల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఒకే కులం ఒకే సంఘం పేరుతో మున్నూరుకాపులు గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలను పూర్తి చేసి మున్నూరుకాపు చైతన్య యాత్రను విజయవంతం చేయాలని, అదే స్ఫూర్తితో హైదరాబాదులో నిర్వహించే గర్జన సభకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, కేదాస్ నరసయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి బాపట్ల మురళి, కొత్తా లక్ష్మణ్, మేకల బిక్షమయ్య, మరిశెట్టి వెంకటేశ్వరావు, ఉపాధ్యాయుల సూర్యప్రకాష్ రావు, టౌన్ అధ్యక్షులు మాదూరి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి రాఘవరెడ్డికి నివాళి



**కల్లూరు:** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొంగులేటి ప్రసాదరెడ్డి సోదరుల తండ్రి పొంగులేటి రాఘవరెడ్డి ఐదవ వర్ధంతి కల్లూరు మండలం నారాయణపురంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి కుటుంబసభ్యులు రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఏళ్లు గడుస్తున్నా ఆయన జ్ఞాపకాలు తమ వెన్నంటే ఉన్నాయని గుర్తుచేసుకున్నారు. పార్టీ జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు కూడా నివాళ్లర్పించిన వారిలో ఉన్నారు.

**నూతన వధూవరులకు పొంగులేటి ఆశీర్వాదం**

**– సత్తుపల్లి, వైరా, ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో పర్యటన**

ఖమ్మం : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా సత్తుపల్లి, వైరా, ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలను సందర్శించారు. పెనుబల్లి మండలంలోని లంకపల్లి, సత్తుపల్లి, వైరా మండలంలోని దాచాపురం, వైరా గ్రామాల్లో, ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాల్లో, ఖమ్మం రూరల్లోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. అదేవిధంగా పలుప్రాంతాల్లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. క్రైస్తవ సోదరసోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డాక్టర్ మట్టా దయానంద్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోట్ల నాగేశ్వరరావుకి ఉపాధ్యక్షుడు పదవి రావడం పట్ల సంబరాలు

**టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**



**(భద్రాద్రికొత్తగూడెం(సుజాతనగర్)– విజయంన్యూస్)**

సుజాత నగర్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి సభ్యులు పోట్ల నాగేశ్వరరావుకి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పదవి వరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం సాయంత్రం సుజాత నగర్ మోయిన్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి జై పోట్ల,జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జె బి శౌరి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మోతుకూరి ధర్మారావు, సీనియర్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురంరామలక్ష్మణ్ రావు,గరీభ్ పేట ఎంపిటిసి కసనబోయిన భద్రం, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మత్ పాషా (అజ్జు) కోయగూడెం ఉపసర్పంచ్ బందా శ్రీను, అల్లాడి నరసింహరావు,పూరేటి నరేష్,బీరెల్లి వీరభద్రం,బాదవత్ కోటేష్ నాయక్,సంగు యాలాద్రి, రాజేష్ నాయక్, సాయి ప్రకాష్,జల్లారపు సాయి చందు, తదితరులు పాల్గొన్నారు....

# రోడ్డు ప్రమాదంలో సిఆర్పి "ఉపాధ్యాయుడు" మృతి



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 14 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండలం గోపాయిగూడెం స్టేజి సమీపంలో రాత్రి రోడ్డు ప్రమాదంలో సిఆర్పి (ఉపాధ్యాయుడు) మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు గోపాయిగూడెం స్టేజి వద్ద స్కూలు విద్యార్థులను దింపుతుండగా వరంగల్ వైపు నుంచి వెళుతున్న లారీని హైదర్ సాయి పేట గ్రామంలో ఫంక్షన్ కు హాజరై తన సొంత కారులో వస్తున్న సి ఆర్ పి గోవర్ధనా చారి (40) లారీని ఓవర్టేక్ చేయబోయి ఆగి ఉన్న స్కూల్ బస్సును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడు సిఆర్పితో పాటు బచ్చోడు గ్రామంలో నగల వ్యాపారం నిర్వహిస్తున్నాడని బచ్చోడు గ్రామస్తులు తెలిపారు స్థానిక ఎస్సై వరాల శ్రీనివాస్ సమాచారం తెలుసుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు ఆయనకు బార్య ఉమ, కొడుకు బోధి సాత్విక్,కూతురు నిధి ఉన్నారు కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అన్నదానం కార్యక్రమం నిర్వహించిన పొట్ల నాగేశ్వరరావు దంపతులు

**- ఇరుముడి కార్యక్రమం సందర్భంగా అయ్యప్ప స్వాములకు,గ్రామ ప్రజలకు అన్నదానం**



**(భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి-విజయంన్యూస్)**
కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం ఉల్వనూరు గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం సీతారాములు దేవాలయం వద్ద ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు,టిపిసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావుని ఆహ్వానించగా వారు అత్యవసర సమావేశం ఉండటం వలన రాలేకపోయారు. ఆయన సూచన మేరకు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.అనంతరం మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మోతుకూరి ధర్మారావు మాట్లాడుతూ పొట్ల నాగేశ్వరరావు దంపతులు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించడం జరిగింది అని తెలిపారు. శబరిమలై వెళ్తున్న స్వాములు అందరూ కూడా జాగ్రత్తగా వెళ్లి స్వామివారి దర్శనం చేసుకుని క్షేమంగా రావాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జె బి శౌరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కాపా శ్రీనివాస్ రావు, పాల్వంచ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు,జల్లారపు సాయి చందు, గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## పరిమితికి మించితే క్రిమినల్ కేసులు -ఎస్సై రామారావు



**కారేపల్లి డిసెంబర్14 (విజయం న్యూస్):**
పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న ఆటో డ్రైవర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కారేపల్లి ఎస్సై పి. రామారావు అన్నారు. కారేపల్లి పోలీస్ స్టేషన్ లో బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో చాలా ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల, ఆటోలు అతివేగంగా నడపడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయని, అప్పుడు ప్రాణ నష్టం కూడా జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఆటోలతో సహా అన్ని వాహనాలకు సరైన ధ్రువపత్రాలు ఉండాలని, అలా లేని వాహనాలకు మొదటగా జరిమానా విధించి, ఆపై కూడా మారని వాహనదారులకు బండి సీజ్ చేయడమే కాకుండా జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనదారులు అన్ని ధ్రువపత్రాలతో రోడ్డు మీదకు రావాలని, ఇదే క్రమంలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణాలు చేస్తే ఎవరికి ఎలాంటి నష్టం లేకుండా గమ్యస్థానాన్ని చేరుకోవచ్చని సూచించారు.

## గ్రామాల్లో బల్క్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**



**ఖమ్మం, డిసెంబర్ 14:**
గ్రామాల్లో బల్క్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో భూ సమస్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో బల్క్ భూ సమస్యలు ఉన్నట్లు, ఇట్టి సమస్యలు గుర్తించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. బల్క్ సమస్యలకు చెందిన భూమి ధరణి పోర్టల్ లో ఏ స్టేటస్ లో ఉందో అర్థం చేసుకోవాలని, అట్టి స్టేటస్ ననుసారించి ఎలా పరిష్కరించాలో కార్యాచరణ చేయాలన్నారు. ధరణి లో అన్ని సమస్యల పరిష్కారం ఉన్నట్లు ఆయన తెలిపారు. రికార్డుల నిర్వహణ చాలా ముఖ్యమని ఆయన అన్నారు. తాళ్లపెంట, మందాలపాడు, లంకపల్లి, బేతుపల్లి, జమలాపురం గ్రామాల్లో బల్క్ భూ సమస్యలు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. మండలాల వారిగా గ్రామాల్లో గుర్తించిన బల్క్ సమస్యల స్టేటస్, ఏ ఏ చర్యలు చేపట్టి పరిష్కరించాలో కలెక్టర్ తహశీల్దార్లకు సూచనలు చేశారు. రెవిన్యూ, అటవీ భూ సమస్యలు పరిష్కారానికి ఇరు శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సమస్యలు ఉన్న భూముల్లో జాయింట్ సర్వే చేపట్టాలన్నారు. సీఏ భూముల్లో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఎన్. మధుసూదన్, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా సహ కార అధికారిణి విజయ కుమారి, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో మదన్ గోపాల్, తహశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు

**సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**
**కారేపల్లి డిసెంబర్14 (విజయం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరుపై కేసీఆర్ పాలన పై కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ పార్టీని సీఎం కేసీఆర్ అణచివేయాలను కోవడం మంచి పద్ధతి కాదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల అన్నారు. బుధవారంసింగరేణి మండల కేంద్రంలోని సినిమా హాల్ సెంటర్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ముందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహ కర్త సునీల్ ఆఫీసును సీజ్, చేసి అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దిష్టిబొమ్మను దహనంచేశారు. ఈ సందర్భంగా టిపిసిసి మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోని ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరుగుతుందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొలంపల్లి మాజీ సర్పంచ్ ధరావత్ భద్రునాయక్,సొసైటీ డైరెక్టర్ బానోతు హీరోలాల్,



ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ మానియార్, షేక్ తాజుద్దీన్, భూక్యతారాచంద్, వీరభద్రం, కేలూత్ శ్రీనివాసరావు, చాంద్ భాషా, ఈసం వెంకటేశ్వర్లు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ దరఖాస్తుల డిజిటలైజ్‌ను వెంటనే పూర్తి చేయాలి



- డిసెంబర్ 26 నాటికి దరఖాస్తులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలి
- రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల అంశంలో నిబంధనల ప్రకారం చర్యలు
- ప్రతి జిల్లాలో జనాభా ఓటర్ల నిష్పత్తి, జెండర్ నిష్పత్తి పై ప్రత్యేక దృష్టి
- దివ్యాంగ ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాప్ చేయాలి
- ఓటరు జాబితా రూపకల్పన పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్) ఖమ్మం, డిసెంబర్ 14:** ఓటర్ దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి, సంయుక్త ఎన్నికల ప్రధాన అధికారి టి. రవికిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో ఓటర్ నమోదు, సవరణలకు సంబంధించిన ఫారం 6, 7, 8 ఆన్లైన్ డేటా ఎంట్రీ, ఓటర్ జాబితా రూపకల్పన పై వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను డిసెంబర్ 26 లోపు పరిశీలించి డిస్పోజ్ చేయాలని, అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆయన సూచించారు. ఉపాధి దృష్ట్యా కొంత మంది పట్టణాలలో జీవిస్తున్నప్పటికి గ్రామాల్లో వారికి ఓటు హక్కు ఉంటుందని, రెండు ప్రాంతాల్లో ఓటరుగా నమోదు చేసుకున్న వివరాలు పరిశీలించి, అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఈ.ఆర్.ఓ. లు చర్య తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో వచ్చే సంవత్సరం సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయని, అధిక సంఖ్యలో ఓటరు నమోదు ప్రక్రియ జరిగే అవకాశం ఉందని, ప్రస్తుతం పకడ్బందీగా ఓటరు జాబితా సిద్ధం చేస్తే, ఎన్నికల సమయంలో ప్రక్రియ సజావుగా జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న జనాభాకు ఓటర్ల నిష్పత్తి, ఓటర్లలో జెండర్ నిష్పత్తి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు. ఓటరు నమోదు సమయంలో ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు వివిధ ప్రత్యేక వర్గాలతో సమావేశాలు నిర్వహించామని, వారందరి పేర్లు ఓటరు జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాల నిండిన దివ్యాంగులందరికి ఓటు హక్కు కల్పించి, పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 సంవత్సరాల నిండిన ఓటర్ల సంఖ్య 6149 ఉందని, క్షేత్రస్థాయిలో సదరు వివరాలను మరోసారి ధృవీకరించాలని ఆయన సూచించారు. ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు, స్రూటిని సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో సదరం దరఖాస్తుల ద్వారా 28417 దివ్యాంగ ఓటర్లను గుర్తించామని, పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.

ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిఆర్వో శిరీష, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దశరథ్, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

- ఏదులాపురం ప్రజలకు ఎమ్మెల్యే కందల ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి
- ఖమ్మం రూరల్ మండలంలో జరుగుతున్న భూ కబ్జాలపై చర్యలు తీసుకోవాలి
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**(ఖమ్మంరూరల్-విజయంన్యూస్)**



ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ రెవెన్యూ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రజా సమస్యలపై ధర్నాని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముకుంటూ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ఇచ్చిన హామీలు కూడా అన్ని అసంపూర్తిగానే మిగిలిపోతున్నాయి అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, వంటి అనేక పథకాలకు హామీలను ఇచ్చి వాటిని అమలు చేయలేదన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో 2016లో మాత్రమే ఆరు గ్రామాలకు 200 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు జరిగాయన్నారు. ఇంకా 22 గ్రామాల్లో నేటికీ ఒక్క ఇంటిని కూడా నిర్మాణం చేయలేదన్నారు. గిరిజన రైతులకు స్వాధీనంలో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని , గ్రీన్ ఫీల్డ్ హైవే కింద భూమి పోతున్న తెల్దారుపల్లి గిరిజన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. ఎంవి పాలెం పిహెచ్సి పూర్తిస్థాయిలో ప్రజలకు వైద్య సదుపాయాన్ని అందించలేకపోతుందని, వరంగల్ క్రాస్ రోడ్ లో ప్రజల సౌకర్యార్థం మరో పిహెచ్సి ని ఏర్పాటు చేయాలన్నారు. ఎదులాపురం, పెత్తండ ,పోలేపల్లి గ్రామాల్లో జనాభా పెరిగినందున అదనపు సబ్ సెంటర్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఎదులాపురం చెరువుపై రూ 15 కోట్లతో నిర్మించిన మంచినీటి పథకం నిరుపయోగంగా ఉందని దాన్ని పునరుద్ధరించాలన్నారు. దళితులకు దళిత బందు, బీసీలకు బీసీ బందు, గిరిజనులకు గిరిజన బందు ,పథకాలను ప్రభుత్వం వర్తింపజేయాలన్నారు సుడానిధులతో నాయుడుపేట, కోదాడ క్రాస్ రోడ్, కరుణగిరి ,గొల్లగూడెం రోడ్లను విస్తరణ చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. 2006లో పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో ఎదులాపురం రెవిన్యూ సర్వేనెంబర్ 142లో బడుగు బలహీన వర్గాల నుంచి భూములు తీసుకొని వారికి పట్టాలని ఇచ్చి మరల తీసుకొన్నారని వెంటనే తిరిగి పట్టాలని ఇచ్చి ప్లాట్లను వారికి స్వాధీనపర్చాలన్నారు. ఈ రెవిన్యూలో పేదలకు స్థలాల పేరుతో 2006లో అసైన్మెంట్ భూములు స్వాధీన పరుచుకుని లబ్ధిదారుల జాబితా తయారుచేసి నేటి వరకు స్థలాలు ఇవ్వలేదన్నారు. ఆ భూములను ఇప్పుడు ల్యాండ్ మాఫియా దొడ్డి దారిన కాజేసే ప్రయత్నం చేస్తున్నదని, దానితో పాటు ఖమ్మం రూరల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఎన్ఎస్పి ల్యాండ్లు ఆక్రమణలు జరుగుతున్నాయని రెవెన్యూ అధికారులు పరిశీలించాలన్నారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఎదులాపురం ప్రజలకు ఇళ్ల స్థలాలను ఇస్తానని మాటిచ్చారని ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ సుమాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కరరావు, ఎడ్లపల్లి శంకరయ్య ,బానోతు రాంకోటి, పగిళ్ల వీరభద్రం ,సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ ,మండల సమితి సభ్యులు దండి రంగారావు, రామిడి రమేష్, వెంపటి వెంకట సురేందర్, ఏలూరు భాస్కరరావు , వెన్నం భాస్కరరావు ,బట్ట బాబు, రాయల అప్పయ్య ,బానోత్ కిషన్ ,మోహన్ రావు, సర్పంచులు బండి ఉపేందర్ కళ్లెం ముత్తయ్య ఎంపీటీసీలు బానోతు రామ్మూర్తి ,కొమరబత్తిని అన్నమ్మ, యువజన సంఘం నాయకులు ఘనపరపు ఉపేందర్, వెంపటి రాము, రెబ్బగొండ్ల గోపి, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ హామీలను అమలు చేయాలి

-సీపీఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



**ఏన్కూర్ డిసెంబర్ 14 (విజయం న్యూస్)**

పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.ఏన్కూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పేద ప్రజలకు అనేక హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చడంలో ప్రభుత్వం విపలమైనదన్నారు.అర్హులైన పేదలకు ఇండ్లు నిర్మిచాలని,కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, అర్హులైన వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని, దళితులందరికి దళిత బంధు ఇవ్వాలని, పోడు సాగుదారులకు పోడు హక్కులు కల్పించాలని,ధరణి లోని సమస్యలను పరిష్కరించి పాసు బుక్స్ ఇవ్వాలని,రైతులందరికీ రుణ మాఫీ చేయాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కి సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండల సీపీఐ సీనియర్ నాయకులు మేడ భూసయ్య, మండల కౌన్సిల్ సభ్యులు,పదిమల వెంకటేశ్వర్లు, బోగినబోయిన నాగేశ్వరావు, యల్లయ్య, మాధినేని రమేష్,తాళ్లూరి రమణయ్య,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ మాజీ వర్కర్ "గంట ఈదాలు" హఠాన్ మరణం



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 14 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండలం బుధవారం సుబ్లేడు గ్రామంలో గంట ఈదాలు (63) బుధవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా మరణించాడు గ్రామ సర్పంచ్ పోలోపొంగు సంజీవయ్య సందర్శించి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం రెవెన్యూ అధికారులకు తెలియపరచగా ఎండిఓ జై రామ్ నాయక్, ఎంపీవో రాజేశ్వరి, గ్రామ సెక్రెటరీ రాజ్ కుమార్, ఎంపీటీసీ పోగుల కరుణ, గ్రామ పుర ప్రముఖులు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి గ్రామపంచాయతీ నిధుల నుండి కార్యక్రమ అవసరములకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి పూలమాలలతో నివాళులర్పించారు గంట ఈదాలు 2001 నుంచి 2019వ సంవత్సరం వరకు సుబ్లేడు గ్రామంలో పలు కార్యక్రమాలలో పాల్గొని గ్రామ ప్రజలలో మమేకమై మంచి పేరును తెచ్చుకొని గ్రామపంచాయతీకి ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ 18 సంవత్సరాలు పంచాయతీకి కార్మికుడిగా సేవలందించారని పోలే పొంగు సంజీవయ్య భావోద్వేగానికి లోనైనాడు అనంతరం బంధువులు, మిత్రులు, గ్రామ ప్రజలు పూల మాల వేసి అంతిమయాత్రను కొనసాగించారు

# సమర యోధులు రామయ్యకు 'నామ' పరామర్శ



**ఖమ్మం, డిసెంబర్ 14 :** అనారోగ్యంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు నెల్లూరి రామయ్య(94) ను బుధవారం ఢిల్లీ నుంచి బిఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఫోన్ లో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి, ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. ఆరోగ్యం మెరుగుపడి త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు . నెల్లూరి రామయ్య వెంకటాపురం గ్రామ సర్పంచ్ కోటి అనంత రాములుకు స్వయాన మామయ్య.

# పొంగులేటి రాఘవరెడ్డికి ఘనమైన నివాలి



**కల్లూరు డిసెంబర్14 (విజయం న్యూస్)**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి,పొంగులేటి ప్రసాదరెడ్డి సోదరుల తండ్రి పొంగులేటి రాఘవరెడ్డి ఐదవ వర్ధంతి కల్లూ రు మండలం నారాయణపురంలో బుధవా రం నిర్వహించారు.ఈ సందర్భంగా పొంగులే టి కుటుంబసభ్యులు రాఘవరెడ్డి చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాలులు అర్పించా రు.ఏళు గడుస్తున్నా ఆయన జ్ఞాపకాలు తమవెన్నంటే ఉన్నాయని గుర్తుచేసుకున్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్,మువ్వా విజయ్ బాబు,స్థానిక నాయకులు,కార్యకర్తలు,పొం గులేటి అభిమానులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ తాడ్వాయి అధ్యక్షుడిగా దండుగుల మల్లయ్య...

## నియామక పత్రం అందజేసిన జెడ్పీ చైర్మన్ , ములుగు జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు కుసుమ జగదీశ్వర్.....



**తాడ్వాయి డిసెంబర్ 14 (విజయం న్యూస్):-**

ఎస్ ,ఎస్, తాడ్వాయి మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షునిగా మేడారం గ్రామానికి చెందిన దండుగుల మల్లయ్యను నియమిసస్తున్నట్టు ములుగు జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు ,ములుగు నియోజకవర్గ ఇన్చార్జి కుసుమ జగదీశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు, మండల ఇంచార్జ్ ల ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు ఏకతాటిపై పనిచేయాలని సూచించారు .ములుగు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. త్వరలో మండల అధ్యక్షులు ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ ను పటిష్టం చేసేందుకు బిఆర్ఎస్ ఏర్పాటు తర్వాత మొట్టమొదటి ఈ కార్యక్రమంలో దిశానిర్దేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు గా ఎన్నికైన దండుగుల మల్లయ్య మాట్లడుతూ ఈ ఎన్నిక కు సహకరించి నా మీద ఉన్న నమ్మకంతో నాకు ఈ అధ్యక్ష పదవి ఇచ్చిన ములుగు జెడ్పీ చైర్మన్ , ములుగు జిల్లా ఇంఛార్జి కుసుమ జగదీష్ , జెడ్పీ వైస్ చైర్మన్ బడే నాగ జ్యోతి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని మండలం లో బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్తకి అండగా ఉంటానని కొనియాడారు.

# అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న తెరాస ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ కమిటి



**కల్లూరు డిసెంబర్ 14 (విజయం న్యూస్)**

తెలంగాణ కాంగ్రెస్ స్ట్రాటజీ, సోషల్ మీడియ వార్ రూమ్,కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కార్యాలయంపై పోలీసుల దాడి,కార్యాలయం సీజ్ చేయడం పట్ల నిరసనగా రేవంత్ రెడ్డి పిలుపు మేరకు,సంభాని చంద్రశేఖర్ ఆదేశాల అనుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జాతీ య రహదారిపై కాంగ్రెస్ నాయకులు,కార్యక ర్తలతో కలిసి ధర్నాకార్యక్రమం నిర్వహించి, టీఆర్ఎస్ ప్రభుత్వ%శీ%కు వ్యతిరేకంగా,ప్రశ్నిం చే గొంతుకలను నొక్కే ప్రయత్నం చేస్తూ అప్ర జాస్వామికంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ సూర్యనారా యణకి వినతిపత్రం సమర్పించారు.కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కీసర శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపిటిసి జిల్లేళ్ళ కృష్ణారెడ్డి,మండల బిసిసెల్ అధ్యక్షుడు పుల్లా రావు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగపోగు కృష్ణ, ప్రచార కమిటి నాయకులు బొడ్డు కృష్ణ,మాజీ ఎంపిపి గోపాలస్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రసూల్, భాస్కర్ రావు,పోతురా జు నరేంద్ర,కుటుంబరావు,ప్రవీణ్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళావేదిక మరమ్మతులకు శెట్టిపల్లి చేయూత



**ఏన్కూర్ డిసెంబర్ 14 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గుడ్ న్యూ స్కూల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలకు ఏన్కూర్ సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు తనయుడు శెట్టిపల్లి నరేష్ చేయూతనిచ్చారు ఈ పాఠశాలలోని కళావేదిక మరమ్మత్తులకు గాను పూర్వ విద్యార్థి శెట్టిపల్లి నరేష్ 40 వేల రూపాయలను వితరణ అందజేశారు. నరేష్ కుమారుడు రిషిక్, కుమార్తె శాన్విక ఆ పాఠశాలలో చదువుతున్నారు వారిద్దరి పేరుతో కళావేదిక ఆధునీకరణ పనులను చేపట్టారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిస్టర్ బ్రీటో దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



**ఏన్కూర్ డిసెంబర్ 14 (విజయం న్యూస్)**

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలైన ఘటన ఇది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఏన్కూరు లోని సొసైటీ కార్యాలయం దగ్గర బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలు భాగ్య అనే ఇద్దరికీ గాయాలయ్యాయి. ఖమ్మం నుంచి మణు గూరు వైపు వెళు తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహ నాన్ని ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయా ణిస్తున్న బాలు భాగ్య అనే ఇద్దరు కి గాయాలయ్యాయి. ఈ సంఘ టనలో రెండు వాహనాలు దెబ్బతిన్నాయి. సంఘటన స్థలానికి పోలీ సులు చేరుకొని వివరాలు సేకరించారు బస్సు డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై సాయికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డిసిసి అధ్యక్షులనీ సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**అశ్వాపురం, డిసెంబర్ 14,(విజయం న్యూస్):**

డిసిసి అధ్యక్షులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మాని ంచిన మండల కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ,పినపాక నియోజ కవర్గం సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మచ్చ నర సింహారావు, మండలం ప్రధాన కార్యదర్శి తూము రాఘవులు, కొండా బత్తుల ఉపేంద్ర, పాములు , గోడ్ల సతీష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ఆదరించండి ఆర్టీసీ ప్రయాణం సురక్షితం

**-ఆర్టీసి రీజనల్ మేనేజర్ ప్రభులత.**




**అశ్వాపురం, డిసెంబర్ 14, (విజయం న్యూస్)**

టీఎస్ఆర్టీసీ ని ప్రజలు ఆదరించాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజినల్ మేనేజర్ ఎస్తేరు ప్రభులత కోరారు. బుధవారం ఆమె మండలంలోని మ్నొండికుంట గ్రామంలో ప్రజల వద్దకు ఆర్టీసీ అనే కార్యక్రమంలో సర్పంచ్ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ప్రజలతో 90 ఏళ్ల గా మమేకమై ఉందని దానిని ప్రజలందరు ఆదరించాలని, ప్రజల అవసరాల మేరకు తాము అవసరమైన సర్వీసులు అందిస్తామని ,ఆర్టీసీలో ప్రజలకు కల్పిస్తున్న వివిధ రాయితీలను వివరించారు. ఒకటి నుంచి ఏడవ తరగతి చదువుతున్న బాలురకు ఉచిత బసు పాస్, ఒకటి నుంచి పదవ తరగతి చదువుతున్న బాలికల కూడ ఉచితంగా బస్సు బస్సులు అందజేయడం జరుగుతుందన్నారు . వికలాంగులకు 50 శాతం రాయితీతో బస్ పాసులు ఇస్తున్నామని ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా తీర్థయాత్రలకు వెళ్లే వారికి 10 శాతం రాయితీతో కూడిన బస్సులు అద్దెకు ఇవ్వడం జరుగుతునందని ఆమె అన్నారు . అనంతరం మొండికుంట సర్పంచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలు ఆర్టీసీకి దూరమైనారని తిరిగి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఆర్టీసీ ని ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిపో మేనేజర్ టి స్వామి, అసిస్టెంట్ మేనేజర్ కనకదుర్గ,కార్గో డిఎంఇ బూర్రి సైదులు, సూపర్ డెంట్ మూర్తి, పి.వి రెడ్డి సుధాకర్, మ్నొండికుంట కార్గో ఏజెంట్ నిధనపల్లి ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ కు వినతి-సీపీఐ



కూసుమంచి: మండలంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)జిల్లా కమిటీ పిలుపులో భాగంగా బుధవారం కూసుమంచి ఇంచార్జ తహసీల్దార్ కు సమస్యలతో కూడిన వినతిపత్రన్ని అందజేశారు,ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్ మాట్లాడుతూ...ఇల్లు లేని పెదలందరికి డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని, అర్హులైన వారికి పింఛన్లు పంపిణీ చేసి,ధరణి పోర్టలు లో ఉన్న లొసుగులు తొలిగించి భూముల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు,అదేవిధంగా రైతు రుణమాఫీ ఏకాలంలో మాఫీ చేసి రైతులకు అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, జిల్లా సైదులు, చేరుకపల్లి వీరన్న, మల్సూర్, లాలు. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# కేసీఆర్ కు ఓటమి భయం పట్టుకుంది

## -కాంగ్రెస్ పార్టీ వార్ రూం పై దాడి అప్రజాస్వామికం -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ -జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన, దిష్టి బొమ్మ దహనం

(ఖమ్మంప్రతినిధి- విజయంన్యూస్)



కెసిఆర్ కు ఓటమి భయం పట్టుకుందని అందుకే కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్ పైదాడి చేయించారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయం పై దాడికి నిరసన గా టీపీపీసీ ఆదేశానుసారం ఖమ్మం జిల్లా కేంద్రంలో బుధవారం నిరసన కార్యక్రమం, సీఎం కేసిఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ విధానపరమైన నిర్ణయాలు తీసుకుని అక్కడి నుండి వాటిని అమలు చేసే కార్యాలయం.అలాంటి వార్ రూం లో కి పోలీసులు దౌర్జన్యం గా ఎలా ప్రవేశిస్తారని ప్రశ్నించారు. అంతే కాకుండా వార్ రూం లో ఉన్న హార్డ్ డిస్క్ లను దొంగిలించారని అన్నారు. ఏదైనా తప్పు జరిగి ఉంటే ఫిర్యాదుకు సంబధించిన కాఫీ కానీ ఎఫ్ఐఆర్ కాఫీ తో తీసుకు రావాలని, అదేమీ లేకుండా కిరాయి గుండాల మాదిరి పోలీసులు కాంగ్రెస్ వార్ రూమ్ పై దాడి చేసి డేటాను ధ్వంసం చేయడం సిగ్గు చేటని అన్నారు. సునీల్ కనుగోలు వ్యూహాలతో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతున్నదనే స్వార్థంతో తన పై దాడికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రశ్నించే వారి పై దాడులకు పాల్పడటం కేసిఆర్ కు పరిపాటి అయిందని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై విలువైన సమాచారం సేకరించిందని పార్టీ వార్ రూం పై దాడి చేశారని మండిపడ్డారు. కెసిఆర్ బహిరంగ సభలో ప్రతిపక్ష నాయకులను సన్నాసులు దద్దమ్మలు అన్నప్పుడు పోలీస్ యంత్రాంగం చెవులు మూసుకుందా అని ఫైర్ అయ్యారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ వార్ రూం దేవాలయం తో సమానం అని అలాంటి కార్యాలయం పై పోలీస్ డ్రెస్ లో ఉన్న టిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయడం అనైతికమని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనుమరుగవుతుందనీ ప్రశ్నించే వారి గొంతు నొక్కడం, దాడి చేయడం దారుణమని అన్నారు. రాష్ట్ర ప్రజలు జరిగేదంత చూస్తున్నారని కెసిఆర్ కు రాజకీయ సన్యాసం తప్పదని హెచ్చరించారు. అనంతరం టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును కాలరాస్తున్నారని అన్నారు. ధనికంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి విమానాల కొనుగోలు చేసి బీఆర్ఎస్ పేరుతో కెసిఆర్ కుటుంబం ఢిల్లీ షికారులు చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్ ఎంతో పవిత్రమైనదని అలాంటి కార్యాలయం పై దాడి చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. దీనికి బి ఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతిచంద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూర రవిశంకర్, మద్ది వీరారెడ్డి,బోజెడ్ల సత్యనారాయణ, గజ్జెల్లి వెంకన్న, నగర మైనారిటీ అద్యక్షులు అబ్బాస్,నగర బి సి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, యస్ కె జహీర్,ఏలూరి రవికుమార్, కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్, గౌస్, మహమూద్, ముజాహిద్దీన్, దామా స్వరూప, ఏలూరి రజని, యస్ కె లాల్ బి, ఇబ్రహీం,బాబూరావు, నాగభూషణం తదితర నాయకులు పాల్గొన్నారు.

---

# నగరంలో మేయర్ విస్తృతంగా పర్యటన

(ఖమ్మం కార్పొరేషన్- విజయంన్యూస్)



ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. బుధవారం పలు డివిజన్లలో పర్యటించి అభివద్ధి పనులకు శంకుస్తాపన చేశారు. కొన్ని ప్రైవేట్ కార్యక్రమాల్లో హాజరైయ్యారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 18వ డివిజన్ శ్రీ రామకృష్ణ నగర్ రోడ్ నెంబర్ 8లో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 9 లక్షల వ్యయంతో సిసి, డ్రైన్ నిర్మాణ పనులకు ఖమ్మం నగర పూనుకోలు నీరజ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చైర్మన్ బచ్చు విజయకుమార్,ఉప మేయర్ ఫాతిమా జోహార ముకార్, స్థానిక కార్పొరేటర్ లక్ష్మి మనోహర్ రావు, 24వ డివిజన్ కార్పొరేటర్ కమ్మర్తపు మురళి, డీసీసీబీ డైరెక్టర్ పూనుకొల్లు రాంబ్రహ్మం, మంత్రిగారి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్ డివిజన్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్,జగన్మోహనరావు జబ్బార్ బేగం, సుధాకర్. పరమేష్ తదితరులు పాల్గొన్నారు౹౹ కొండబాల కోటేశ్వరరావును పరామర్శించిన మేయర్ మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావును ఖమ్మం నగర మేయర్ దంపతులు పూనకొల్లు నీరజ, రాంబ్రహ్మం పరామర్శించారు. ముందుగా కోటేశ్వరరావు సతిమణి రాజేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. స్వగ్రామమైన కలకోడిమా గ్రామం వైరా మండలం నందు ఖమ్మం నగరం మేయర్ దంపతులు వెళ్లి పరామర్శించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్దరించ్చినారు. వారితోపాటు భూమాత పూర్ణ తదితరులు పాల్గొన్నారు౹౹ ముత్యాలమ్మగుడిని ప్రారంభించిన మేయర్/..ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 26వ డివిజన్ ప్రభత్ టాకీస్ ఎదురుగా ముత్యాలమ్మ గుడి పున ప్రారంభం ముత్యాలమ్మ గుడిని మరమ్మత్తులు పనులను చేపట్టాలని మేస్త్రీలు , నిర్ణయించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర మేయర్ దంపతులు పునుకొల్లు నీరజరాం బ్రహ్మం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోహితులు బద్దంపూడి పార్వతీశం,డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు౹౹ ఖమ్మం లో మిలాన్ హార్డ్వేర్,ప్లైవుడ్ గ్లాసెస్ ప్రారంభించిన ఖమ్మం నగర మేయర్..నగరంలోని 22వ డివిజన్ ముస్తఫా నగర్ నందు ప్రోప్రైటర్ బగ్గరం దేవాసి నూతనంగా ఏర్పాటు చేసిన మిలాన్ హార్డ్వేర్ ప్లైవుడ్ %఑% గ్లాసెస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఉప మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, కార్పొరేటర్ పల్లా రోసిలిన,మాజీ కార్పొరేటర్ గాజుల వసంత, మంత్రి పీఏ చిరుమామిళ్ల రవి కిరణ్, సుడా డైరెక్టర్ వీరు నాయక్,సీనియర్ నాయకులు డీడీసీబీ డైరెక్టర్ రాంబ్రహ్మం, సైదా రావు, పరమేష్, మిలన్ హార్డ్వేర్ ప్లైవుడ్ గ్లాసెస్ బంధుమిత్రులు చైన్ సింగ్ గోపాల్ సింగ్, సురేందర్ సింగ్, దేవి సింగ్,జిత్తు సింగ్, దీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు..

---

# పేదల పక్షన ఎర్ర జెండా

## పోడుకు పట్టాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, బిసి, గిరిజన బంధుల కోసం -సిపిఐ పోరాటం



**కారేపల్లి డిసెంబర్14 (విజయం న్యూస్):**
సింగరేణి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కారేపల్లి బస్టాండ్ సెంటర్ నుండి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి పోడు సాగుదారులందరికీ సర్వే పూర్తి చేసి పట్టాలు ఇవ్వాలని, ఫారెస్టు అధికారులు తిరస్కరించే విధానాన్ని మార్చుకోవాలని. గూగుల్ మ్యాప్ ప్రామాణికం కాదని, 2006 చట్టం ప్రకారం గ్రామ సభదే తుది నిర్ణయంగా గిరిజన, గిరిజనేతరులకు పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని.లో, ధరణి పోర్టల్ లో లోసుగులను తొలగించి భూముల సమస్య పరిష్కరించాలని, అదేవిధంగా రైతులకు రుణమాఫీ చేసి, ఇండ్లు లేని పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 10 లక్షలు కేటాయించాలని, రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు ఇవ్వాలని మండల కేంద్రాల్లోని పి.హెచ్.సి. లకు 100 పడకల ఆసుపత్రులుగా ఆధునికరించి ల్యాబ్ సౌకర్యాలు కల్పించి అన్ని జబ్బులకు వైద్యం అందించే విధంగా డాక్టర్లను. సిబ్బందిని. నియమించాలని, దళితులకు దళిత బంధు, బీసీలకు బీసీ బందు, గిరిజనులకు గిరిజన బందు పథకాలు అమలు చేయాలని సిపిఐ మండల సెక్రెటరీ బోళ్ళ రామస్వామి ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి, మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం ఇంచార్జ తహశీల్థార్ కె.లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యవర్గ సభ్యురాలు, సీతామాలక్ష్మి, కారేపల్లి, ఉసిరికాయలపల్లి, భాగ్యనగర్ తండా, విశ్వనాదపల్లి, చీమల పాడు, గాదెపాడు, గేట్ కారేపల్లి, కమలపురం, ఉసిరికాయలపల్లి, సితరాంపురం, మంగళితండా, సూర్యతండా, బీక్యతండా, గ్రామ శాఖల సెక్రెటరిలు మండల నాయకులు, కార్యకర్తలు చింతలహనుమంతు, తుర్కమల్లేష్, నాగవల్లిసుదాకర్, పందుల అశోక్, మంగతాయి, సావిత్రి, ఇస్లావత్ అమ్రు, భావుసింగ్, మాంగు, హర్సింగ్, తాతవెంకమ్మ, దనమ్మ, బోమ్మల క్రీష్ణ, నూతలపాటిశ్రీను, వడ్డెవెంకటయ్య, కనకల ఉపెందర్, చిలుముల విరయ్య, అమీర్, రెడ్డిబోయిన రవి, వెల్పుల ధనరాజ్, ఉంగరాల సుదాకర్ రెడ్డి, సయద్ జాన్, చేరుకూరి నర్సయ్య. నూకలవీరయ్య. యెసు, వెంకటయ్య, బ్రహ్మయ్య, బోడహజయ్య.లో, జక్కుల కోటమ్మ, భూషయ్య, మల్సూర్, థల్ సింగ్, బిచ్య నాయక్, పాల్గోన్నారు.

## పాల్వంచ బస్సు టిప్పర్ ప్రమాదంలో గాయపడిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడు స్వామిని పరామర్శించిన ఐ ఎఫ్ టి యు నాయకులు



**మణుగూరు రూరల్ డిసెంబర్ 14 (విజయ న్యూస్)**

మంగళవారం సాయంత్రం పాల్వంచ పెట్రోల్ బంకు సమీపంలో టిప్పర్ వేగంగా వచ్చి మణుగూరు ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న మణుగూరు ఏరియా ఓసీ-2 సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడు నల్లతీగల స్వామిని ఏరియా ఐ ఎఫ్ టి యు నాయకులు నా సర్ పాషా, మిడిదొడ్ల నాగేశ్వరరావు, అంగోత్ మంగీలాల్ లు బుధవారం సాయంత్రం పరామర్శించారు టిప్పర్ బస్సును వేగంగా ఢీకొట్టడంతో ఆ ప్రమాదంలో తన తలకు బలమైన గాయాలు అయ్యాయని ఖమ్మం లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స జరిపారని తప్పనిసరి పరిస్థితులలో ప్రైవేటు వైద్యం చేయించుకోవాల్సి వచ్చిందని తన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కావడంతో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్తితని తన మనవడికి వైద్య సేవల నిమిత్తం హైదరాబాద్ వెళ్లి వస్తున్నాననీ మణుగూరు తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగిందని ఆయన వాపోయాడు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు ఏ చిన్న కష్టమొచ్చిన సింగరేణి అధికారులకు కార్మికులు స్పందించి అండగా నిలపడతారని అటువంటి సాంప్రదాయం మణుగూరులో ఉందని స్వామి విషయంలో కూడా అందరూ సహకరించాలని అధిక సహకారం అందించాలని ఆయన కోరారు స్వామి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు ఆయనకు ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో యం నాగేశ్వరరావు ఏ మంగీలాల్ సింగరేణి కాంటాక్ట్ కార్మికుడు కర్నె సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను పరిష్కరించండి

### –అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ ఇళ్ళు, పింఛన్లు, ఇళ్ళ స్థలాలివ్వాలి
### – పోడు సాగుదారులందరికీ పట్టాలివ్వాలి –సి.పి.ఐ ధర్నాలో హేమంతరావు

**ఖమ్మం డిసెంబర్ 14(విజయంన్యూస్):**



పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలు తక్షణం పరిష్కరించాలని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజా సమస్యలపట్ల నిర్లక్ష్యవైకరి అవలంభిస్తున్నాయని, దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సి.సి.ఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా చౌక నుండి ప్రదర్శనగా బయలుదేరి కలెక్టరేట్ వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్లు ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు తక్షణం పంపిణీచేయాలని, రుణమాఫీ అమలు చేయాలని నినాదాలు చేశారు. పి.పి.ఐ నగర కార్యదర్శి ఎస్.కె. జానిమియా అధ్యక్షతన జరిగిన ధర్నాకార్యక్రమంలో హేమంతరావు మాట్లాడుతూ బీజేపీ, టి.ఆర్.ఎస్.పార్టీలు అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడిచినా క్షేత్రస్థాయి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదన్నారు. 57 సంవత్సరాలు నిండిన వారికి ఫించన్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐదేళ్ళక్రితం రేషన్ కార్డులు పంపిణీ చేశారని ఇంత వరకు తిరిగి రేషన్ కార్డుల వ్యవహారాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్ర వ్యాపితంగా లక్షలాది నూతన కుటుంబాలు ఏర్పడ్డాయని అందరికీ రేషన్ కార్డులు అందివ్వాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అక్కడక్కడా డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు నిర్మించారని, ప్రజల అవసరానికి అనుగుణంగా ఇళ్ళనిర్మాణం జరగలేదని విస్తృత స్థాయిలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని హేమంతరావు డిమాండ్ చేశారు. పెరిగిన ధరలు, కూలి రేట్లను దృష్టిలో ఉంచుకొని సొంత స్థలాలలో ఇళ్లు నిర్మించుకునే వారికి రూ.10 లక్షలు అందించాలని ఆయన కోరారు. 2018 ఎన్నికల సందర్భంగా రుణమాఫీ అమలుకు సంబంధించి ప్రభుత్వం వాగ్దానం చేసిందని, కాని అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని తక్షణం రుణమాఫీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణ..ప్రాంతాలలో వీధి వ్యాపారులను అడ్డుకుంటున్నారని తక్షణం వీధి వ్యాపారుల అడ్డగింతను నిలుపుదల చేయాలని హేమంతరావు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సానుకూలత వ్యక్తం కాని పక్షంలో సి.పి.ఐ ఆధ్వర్యంలో ఆదోళనను మరింత ఉధృతం చేస్తామని హేమంతరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్, జిల్లా కార్యవర్గసభ్యులుబి.జి. క్లెమెంట్, పోటుసలాం, మేకలశ్రీనివాసరావు, కార్పోరేటర్ చామకూరివెంకటనారాయణ, ఎ.ఐ.వై.ఎఫ్.జిల్లా కార్యదర్శి నానబాలరామకృష్ణ,ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా

## ఉపాధి హామీ పథకం చెల్లింపుల్లో తీవ్ర జాప్యమా ?

### – వేతన చెల్లింపులపై ఫిర్యాదులు తెలియదా ,?
### – ఏం చర్యలు తీసుకున్నారో చెప్పండి!
### –పథకం విస్తరణ ఆలోచనేమైనా ఉందా ?
### – లోక్ సభలో కేంద్రాన్ని నిలదీసిన ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మంప్రతినిధి, డిసెంబర్ 14(విజయంన్యూస్):**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పరిధిని గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్యకలాపాలకు, అర్బన్ ప్రాంతాల్లో అత్యవసర అభివృద్ధి కార్యకలాపాల నిర్వహణకు విస్తరించాలనే ఆలోచనేమైనా ఉందా ? ఉంటే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలు తెలియజేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని లోక్ సభలో ప్రశ్నించారు. ఈ పథకం కింద పనులు నిర్వహించిన కార్మికులకు వేతనాలు చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు తరచూ వస్తున్న ఫిర్యాదులు కేంద్ర ప్రభుత్వానికి తెలియదా ? అని నిలదీశారు. పథకం కింద పనులు చేసిన వారికి వేతనాలు సకాలంలో చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో స్పష్టం చేయాలని నామ డిమాండ్ చేశారు. ఈ విషయమై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సాధ్వీ నిరంజన్ జ్యోతి సమాధానం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి, పెండింగ్ వేతనాలను సకాలంలో చెల్లించేందుకు వివిధ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇందుకోసం నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వేతనాల చెల్లింపులు నిర్ధారించడానికి ఒక వివరణాత్మక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ( ఎస్ఒపి) ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. నమయానికి వేతన చెల్లింపులు జరిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 15 రోజుల్లో వేతనాల చెల్లింపు శాతం 95.43 శాతంగా ఉందన్నారు. ఇది డిమాండ్ ఆధారిత పథకమని, జీవనోపాధికి ముందుకు వచ్చిన గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యం లేని వయోజన కుటుంబాలకు ఏడాదికి కనీసం వంద రోజులు పని కల్పించడం జరుగుతుందని చెప్పారు. వ్యవసాయ కార్యకలాపాలకు సంబంధించి గడ్డి, గులకరాళ్లు, తదితర వ్యవసాయ ఆధారిత పనులకు ఈ పథకం కింద అనుమతి లేదని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

## ప్రభుత్వ నిధులను నిర్వీర్యం చేస్తున్న కాంట్రాక్టర్లు

### – మహిళా విద్యార్థుల వాష్రూమ్ కి అడ్డుగా ఉన్న ప్రహరీ గోడను కూల్చిన కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలి
### – పి.డి.ఎస్. యూ ఖమ్మం డివిజన్ కమిటీ



**(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)**

నూతన మున్సిపాలిటీ,బస్టాండు కు దగ్గరగా ఉన్న ఎన్. ఎస్. పి ప్రభుత్వ పాఠశాలలో మహిళా విద్యార్థుల వాష్రూమ్ కిచుట్టూ ఉన్న నూత ప్రహరీ గోడని కాంట్రాక్టర్, పాఠశాల సిబ్బంది కూల్చడాన్ని నిరసిస్తూ పి. డి. ఎస్. యూ ఖమ్మండివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సిమెంట్ బిల్లలతో మరియు ఫ్లెక్సీలతో నిర్మాణం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి. డి. ఎస్. యూ రాష్ట్ర నాయకులు దీపికా, ఖమ్మం డివిజన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణులు పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను మెరుగుపరచాలనే ఉద్దేశంతో మన ఊరు మన బడి మన మన బస్తి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చేస్తుంటే మరోపక్క స్థానిక కాంట్రాక్టర్లు మరియు పాఠశాల సిబ్బంది వాళ్ల స్వార్థం కోసం ప్రభుత్వ నిధులను నిర్వీర్యం చేస్తున్న దౌర్భాగ్య పరిస్థితి నేడు జిల్లాలో కనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తులు చేశారు... దానికి నిదర్శనమే నూతన మున్సిపాలిటీ బస్టాండ్కు దగ్గరగా ఉన్న ప్రభుత్వం ఉన్నత పాఠశాల చుట్టూ నూతన ప్రహారి గోడ అనుకూలకంగా మహిళా విద్యార్థుల వాష్రూమ్ కి అడ్డుగా కట్టిన ప్రహరీ గోడను కూల్చిన పరిసితి కనిపిస్తుంది... విద్యార్థులు వాష్ రూమ్ కి పోవాలన్నా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు...పి.డి.ఎస్. యూ బృందం గా కాంట్రాక్టర్ ని మరియు పాఠశాల ఉపాధ్యాయులను అడగగా పనులు చేసుకోడానికి ఇబ్బంది అవుతుందని గోడని కూల్చామని సమాధానం ఇచ్చారు.. కావున తక్షణమే కూల్చిన ప్రహరీ గోడను కన్స్ట్రక్షన్ చేయాలని జిల్లా అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలనిప్రభుత్వాన్ని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు....